నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 30 మే 2024 | పేజీలు 9

# అశ్వవాహనంపై లక్ష్మీ నరసింహుడు..



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బహుళ షష్టి బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత నరసిం హ స్వామి అశ్వ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు స్వామి మూలమూర్తికి మహా అభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాల ను అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథాచార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి

మిగతా 2లో

## నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందించాలి

- ప్రాసెసింగ్ యూనిట్‌లో విత్తనాల నాణ్యతను పరిశీలించి రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:** ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన వేరుశనగ విత్తనాలను రైతులకు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న విజయ ఆగ్రో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వేరుశనగ విత్తనాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్ లో విత్తనాల నాణ్యతను వ్యవసాయ శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రైతు భరోసా కేంద్రాలకు సరఫరా

మిగతా 2లో

# కౌంటింగ్ ఏజెంట్లు.. బీ కేర్‌ఫుల్

- నిబంధనలు తెలియకుంటే అయోమయమే..
- 4న లెక్కింపు... 17 సి కీలకం
- ఫారం 18 ద్వారా ఏజెంట్లను నియామకం
- ఏజెంట్ల నియామకంలో పార్టీలు అభ్యర్థుల దృష్టి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ లో ఏజెంట్ల పాత్ర ప్రముఖంగా ఉంటుంది . ప్రతి ఏజెంటు అప్రమత్తంగా లేకపోతే అభ్యర్థుల గెలుపోవటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. అందుకు ప్రతి ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్లు నిబంధనలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎంపీ స్థానాలకు ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరిగాయి. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతతో ఈవీఎంలను పర్యవేత్తిస్తున్నారు దీనికి సంబంధించి జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది పోస్టల్ బ్యాలెట్లు సర్వీస్ ఓట్లు ఆ వెంటనే ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు . ఈ మేరకు 19 టేబుల్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఒకటి సర్వీస్ ఓట్లకు 4 పోస్టల్ బ్యాలెట్లకు, 14 ఈవీఎంలకు కేటాయిస్తారు. ఇక ఓట్ల లెక్కింపులో కీలకమైనది పార్టీలు అభ్యర్థుల ఏజెంట్ల నియామకం. వీరు ఓట్ల లెక్కింపు పై పూర్తి అవగాహనతో ఉండాలి. ఏ మాత్రం సరిగా వ్యవహరించకపోయినా అభ్యర్థుల గెలుపోటములు తారు మారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల నిబంధనలు 1961 ఏం చెబుతున్నాయి? లెక్కింపులు ఏమైనా సందేహాలు అనుమానాలు వస్తే ఏం చేయాలి? అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే ఎలా వివరించాలి మొదలైన అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలి. అందుకే పార్టీలు కూడా ఈసారి ఏజెంట్లు నియామకంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాయి వారికి ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నాయి అసలు నిబంధనలు ఏమి చూపుతున్నాయి ఓసారి చూద్దాం

**కౌంటింగ్ ఏజెంట్ల నియామకం ఇలా.....**

-ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి లేదా ఎలక్షన్ ఏజెంట్ ఆమోదంతో కౌంటింగ్ ఏజెంట్లను నియమిస్తారు.

-కౌంటింగ్ కు మూడు రోజులు ముందు సాయంత్రం ఐదు గంటల లోపు ఏజెంట్ల

మిగతా 4లో

## కౌంటింగ్ నేపథ్యంలో.. సమస్యాత్మక గ్రామాల్లో

# డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా

- గ్రామాలలో అల్లర్లు, ఘర్షణలు జరుగకుండా పసిగట్టేందుకు డ్రోన్ కెమేరాలతో పహారా
- ఆయా గ్రామాల్లోని అల్లరి మూకల కదలికలు, కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని కట్టడి చేయడమే పోలీసుల లక్ష్యం
- జిల్లాలోని అన్ని సమస్యాత్మక గ్రామాల్లోను డ్రోన్ కెమేరాలతో పెట్రోలింగ్
- ఇప్పటికే తాడిపత్రి, అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్లలో డ్రోన్ కెమేరాల పెట్రోలింగ్ ప్రారంభం
- జిల్లా ఎస్పీ గౌతమిశాలి..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కౌంటింగు నేపథ్యంలో సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలలో ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావులేకుండా ముందస్తుగా పసిగట్టేందుకు డ్రోన్ కెమేరాలతో నిఘా వేశామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో హింసాత్మక ఘటనలకు తావు లేకుండా డ్రోన్ కెమేరాల ద్వారా పహారా వేశామన్నారు. అల్లర్లు, ఘర్షణలకు దిగేందుకు సిద్ధపడుతున్న మూకల కదలికలు, కార్యకలాపాలను ముందుగానే డ్రోన్ కెమేరాల ద్వారా గుర్తించి సద్దుమణిచేందుకు ముందస్తు చర్యలు చేపడతామన్నారు. ఘర్షణల కోసమని ముందస్తుగా మిద్దెలపై రాళ్లు, కట్టెలు, తదితరాలు సమీకరించుకునే వారిని పసిగడతామన్నారు. గ్రామాలలో అపరిచుతులు, అనుమానితుల సంచరింపు... ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెదిరింపులు, కవ్వింపు చర్యలు..

మిగతా 2లో

## వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభం

### – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నాణ్యమైన వేరుశనగ విత్తనాలను రైతులకు అందించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి వ్యవసాయ ఏడీ కార్యాలయం లోని గోదాము వద్ద వేరుశనగ విత్తన పంపిణీ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5,10,000 ఎకరాలలో వేరుశెనగ పంట రైతులు సాగు చేస్తున్నారని,0 - 0.5 ఎకరాలు ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగ్ ఒకటి, 0.5- 1.0 ఎకరాలు ఉన్న రైతుకి 30 కేజీల బ్యాగులు రెండు, 1.01 ఎకరాల పైనున్న వారికి 30 కేజీల వేరుశనగ విత్తనాల బ్యాగులు 3 పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అత్యధిక మంది రైతులు వేరుశనగ పంటపై ఆధారపడి ఉన్నారన్నారు. ప్రస్తుతం వర్షా లు



మిగతా 2లో



## వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గ్రంథాలయాల్లో నిర్వహి స్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ పిలుపునిచ్చారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థుల కు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరం బుధవారం 15వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్యదర్శి రమ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రంథాల యంలో ప్రత్యేక శిక్షకులు యోగా, చిత్రలేఖనం, కథలు, పద్యాలు చెప్పడం, రాయడం నేర్పిస్తున్నారని, వీటితో పాటు పుస్తక పఠనంతో ప్రయోజనాలు, డ్యాన్స్‌ను కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వేసవి సెలవుల్లో సమాయాన్ని వృధా చేయకుండా ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహమ్మ ద్, కావేరి, ముత్యాలమ్మ ఉజ్జినేస్వారి,57 మంది విద్యార్థులు , రిసోర్స్ పర్సన్స్‌లు వెంకటేషప్ప అనిల్ రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ 1938 సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విశ్వనాథ్ రెడ్డి ఎంపికపై హర్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ ఉపా ధ్యాయ సంఘం1938 రాష్ట్ర స్థాయి సంఘ సమావేశాలలో సత్య సాయి జిల్లా కు ప్రాధా న్యం దక్కడంపై ఆ సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బడ హరి ప్రసాద్ రెడ్డి, కాల్వ సురేంద్రలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం1938 రాష్ట్ర శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం కృష్ణ జిల్లా గుడివాడలో నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు హాజర య్యారు.ఈ సందర్భంగా జరిగిన రాష్ట్ర శాఖ నూతన రాష్ట్ర కమిటీ సంగం ఎన్నికలో జిల్లా నుండి నిరంతరం ఉపాధ్యా య సమస్యల సాధనకు కృషిచేయ డంతో పాటు, సంఘం నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన ఎ. విశ్వ నాధరెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. ఆయన ఎన్నిక పట్ల సత్య సాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు బడా హరిప్ర సాదరెడ్డి, కాలువ సురేంద్ర, పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి ,జిల్లా నాయకులు పలువురు అభిమానులు కలిసి అభినందనలు తెలియజేశారు.

## చిన్నారులకు సాయి ట్రస్ట్ అండ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మార్చి 24వ తేది కామందుల చేతిలో బలైన గర్భవతి అంజలి పిల్లలకు సాయి ట్రస్ట్ అండగా నిలబడింది. వివరాల్లోకి వెళ్ళితే అనంతపూర్ కలెక్టర్ ఆఫీస్‌కు ఎదురుగ వున్నా ఫెర్రర్ విగ్రహం వద్ద ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న ఐదు నెలల గర్భవతి అంజలి కామందుల చేతిలోరేప్ గురై మరణించిన విషయం విదితమే. ఆమె భర్త కూడా జైలు కు వెళ్ళడం తో తల్లి తండ్రులను కోల్పైన ముగ్గురు పిల్లలకి జిల్లా యంత్రాంగం సహకారంతో ఆశ్రయం కల్పించి వారికి అండగా నిలబడింది. ఆమె ఇద్దరు కుమారులను సాయి (9 సంవత్సరా లు) చరణ్ (10 సంవత్సరాలు) పిల్లలకు జీవని అనాథ శరణాలయం లో తాత్కాలి కంగా వసతి ఏర్పాటు చేసి అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ , చైల్డ్ వెల్ఫేర్ కమిటి సహకారంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసుకొని కడప లోని ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ వసతి గృహం లో ఈ నెల 7వ తేదిన చేర్పించారు. కడప కు వెళ్ళి పిల్లలను పరామర్శించి వారికి కావలసిన దుస్తువులు, నిత్యా వసరాలు అందించి వచ్చారు. వారి సంరక్షణ కొరకు కావలసిన ఏర్పాట్లు చేసి వారికి అండగా సాయి ట్రస్ట్ నిలబడింది. వారి దుస్తువులు , నిత్యావసరాల కొరకు సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాతృ మూర్తి వై.రుక్మిణి ఆర్థిక సాయం అం దించారు. అనంతరం పిల్లలకు జీవితం , సమాజం గురించి వారికి అవగాహనా కల్పిం చి వారు అక్కడి నుండి పారిపోకుండా ఉంటామని వారితో ప్రమాణం చేపించారు.



# వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

100% కంటే అధికంగా పడుతున్నాయని ఈ సమయంలో రైతులు నాణ్యమైన వేరుశనగ విత్తనాలు వాడి మంచి రాబడి సాధించాలని రైతులకు పిలుపునిచ్చారు. జిల్లాలో 90,000 క్వింటాల్ వేరుశనగ విత్తనాలు రైతులకు అవసరమని ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో 35 వేల క్వింటాల్ విత్తనాలు రైతులకు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో కె-6, టీసి జిఎస్ (టి సి జి ఎస్-1694), లేపాక్షి(కే-1812) వేరుశనగ విత్తనాలు రకాల అందుబాటు లో ఉన్నాయన్నారు. ఎనుములపల్లికు చెందిన నాగమణి, చిన్న వీరప్ప, గంగన్న, వేమారెడ్డి, రైతులకు వేరుశనగ, కంది, ఉలవ, రాగి విత్తనాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ ఎండి శివప్రసాద్, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై లక్ష్మీ నరసింహుడు..

**మొదటి పేజీ తరువాయి**

ఉత్సవమూర్తు లను అందంగాలంకరించి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. తదుపరి సతీ సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూ ర్తులను అశ్వ వాహనంపై కొలువు దీర్చి ఆలయ పురవీధుల వెంబడి భాజభజంత్రీల నడుమ ఊరేగించారు. నరసింహ స్వామి అశ్వవాహ నంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. వాహనోత్సవానికి ఉభయ దాతలుగా ఉరవకొండ పట్టణానికి చెందిన అంగదాల నారాయణ స్వామి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి కె. విజయ్ కుమార్, అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘువేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందించాలి

**మొదటి పేజీ తరువాయి**

చేయాలన్నారు. నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేయరాదన్నారు. 30 కేజీల బస్తాలో 4 శాతం మాత్రమే సహజసిద్ధమైన పుచ్చు లేదా చెడిపోయినవి ఉండవచ్చని, అంతకుమించి ఉండరాదన్నారు. 70 శాతం విత్తనాలు మొలకలు వచ్చేలా విత్తనాలు నాణ్యతగా ఉండాలని, సెల్లింగ్ శాతం 75 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కే-6 విత్తనాలు కాకుండా ఇతర రకాల వేరుశనగ విత్తనాలను ప్రోత్సహించా లని, ఇందుకోసం కదిరి, కర్ణాటక లోని వ్యవసాయ పరిశోధన స్థానాలను పరిశీలించాలని, వచ్చే ఏడాది నాటికి కే-6 విత్తనాల తోపాటు ఇతర రకాల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కే-6 రకం విత్తనాలు ఒక 30 కేజీల బస్తా కి ఎంత దిగుబడి వస్తుంది, ఒక ఎకరాకి ఎన్ని కేజీల విత్తనాలు సాగు చేస్తారు, దిగుబడి ఎంత వస్తుంది, తదితర వివరాలను రైతులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రవి, అనంతపురం ఇన్చార్జి ఏవో సోమశేఖర్, వ్యవసాయ అధికారి సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యాత్మక గ్రామాల్లో
# డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా..

**మొదటి పేజీ తరువాయి**

. వైరి వర్గాలు తలపడటం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అణచి వేస్తామన్నారు. అంతేకాకుండా... 144 సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించి ప్రజలు గుమిగూడటం, గుంపులుగా ఏర్పడటం లాంటి ఉల్లంఘనలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం నిషేధమని... వీటిని ఉల్లంఘించినా మరియు ఘర్షణలు, హింసకు ప్రేరేపించడం లాంటి ఘటనలకు దిగితే అలాంటి వారిపై కూడా చర్యలుంటాయన్నారు. జిల్లాలోని అన్ని సమస్యాత్మక గ్రామాల్లోను డ్రోన్ కెమేరాలతో పెట్రోలింగ్ నిర్వహించేలా కార్యాచరణకు దిగామన్నారు. ఇప్పటికే తాడిపత్రి, అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్లలో డ్రోన్ కెమేరాల పెట్రోలింగ్ ప్రారంభించామని... మిగితా ప్రాంతాల్లో కూడా నిర్వహిస్తామన్నారు. డ్రోన్ ఆపరేటింగ్ పై కూడా ప్రత్యేక తర్ఫీదునిచ్చి సుశిక్షితులైన పోలీసు సిబ్బందిని కేటాయించామన్నారు. ఈనేపథ్యంలో ప్రజలు పోలీసులతో సహకరించి ఎలాంచి అవాంఛనీయ ఘటనల జోలికి పోకుండా ప్రశాంతంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మద్యం బాటిళ్లు స్వాధీనం : వ్యక్తి అరెస్ట్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మలక వేముల క్రాస్ రోడ్ మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు పట్నం ఎస్సై నరసింహులు పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. మలక వేముల కాస్ట్ లో ఉన్న సోముగుట్టు రెడ్డి అనే వ్యక్తి ఇంటిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యమును నల్లమాడ, కదిరి, ముదిగుబ్బ వైన్ షాపుల నుండి తెచ్చుకొని విక్రయిస్తు న్నట్లు తెలిపారు. దాడులలో 88 మతం బాటిల్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



## పరిసరాల పరిశుభ్రతపై భక్తులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్, ఉరవకొండ డివిజన్ మలేరియా సభ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ తెలిపారు. పెన్నహోబిలం ఆలయంలో బుధవారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ అనికేత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి సందర్శించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. దోమల వ్యాప్తి తో మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రభల తాయని, దోమల వ్యాప్తి నియంత్రణకు భక్తులు అవసరమైన చర్యలు పాటించాలని సూచించారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని చెప్పారు. పరిసర ప్రాంతంలో అపరిశుభ్రతకు చోటు లేకుండా పరిశుభ్రత పాటించాలని, చెత్తాచెదారం, మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్, ఉరవకొండ సిఐ సురేష్ బాబు చేతుల మీదుగా వైద్య ఆరోగ్య సిబ్బంది జాతీయ కీటక జనత రోగ నియంత్రణ కింద రాష్ట్ర ప్రభుత్వం నిద్రించిన కరపత్రాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ డి. గోవిందు, వెల్ సూపర్వైజర్ బి. నాగరత్న, ఏఎన్ఎం వరలక్ష్మి, రాధిక, షబానా బేగం, ఆరోగ్య కార్యకర్తలు ఎం. నాగరాజు, ప్రసాద్ రావ్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో కార్డెన్ సెర్చ్



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురం ఎస్పీ ఆదేశాల మేరకు రాయదుర్గం యుపిఎస్ ఇన్సిపెక్టర్ ఎం శ్రీనివాసులు, ఇన్సిపెక్టర్ ఆఫ్ పోలీస్ గురుప్రసాద్ రెడ్డి, కనేకల్ ఎస్సై, రాయదుర్గం రూరల్ సర్కిల్ సిబ్బందితో పాటు డి. హీరేహల్ మండలంలోని సమస్యాత్మక గ్రామం అయిన సోమలాపురం, కళ్లెం గ్రామాలలో కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేయడమైనది. కళ్లెం గ్రామంలో జయరామ్ అనే వ్యక్తి ఇంటి వద్ద 50 కర్ణాటక టెట్రా ప్యాకేట్స్ ను స్వాదీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేయడమైనది. సదరు గ్రామంలో ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు చేయడమైనది. అదేవిధంగా అక్కడి ప్రజలతో మీటింగ్ పెట్టి, ఎటువంటి గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని మరియు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

## అట్టహాసంగా

## భాస్కర్‌బాబు జన్మదిన వేడుకలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ భాస్కర్‌బాబు పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ రమేశ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణుల కోసమే కాకుండా బీసీల కోసం, వారి హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ భాస్కర్‌బాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. భాస్కర్‌బాబు రాజకీయంగా భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు రాఘువ, రామ్మోహన్ గౌడ్, సీపీఐ రాజేశ్, హిద్దు, వెంకీ, దూదు, నరేంద్ర, అనిల్, విష్ణు, వెంకటేశ్, కరణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఉచిత ఐ క్యాంప్, గుండె వైద్య శిబిరం ఏర్పాటు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మే 31వ తేదీ ఉచిత గుండె వైద్య శిబిరం మరియు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం శ్రీ విశ్వ విజ్ఞాన్ స్కూల్ నందు జన సేవా సొసైటీ ఫౌండర్ ఆదిశేషు జన్మదిన సందర్భంగా నిర్వహించ బడుతున్నది. ఈ కార్యక్రమంలో కంటికి సంబంధిం చినటువంటి శుక్లం పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి ఆపరేషన్ కూడా చేయబడును. ఎలాంటి కంటి సమస్యలకైన డాక్టర్ సలహాలు, సూచనలు అందజేయగలరు. అలాగే ఉచిత గుండె వైద్య శిబిరంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ డాక్టర్స్ గుండె సంబంధించినటువంటి పరీక్షలు నిర్వహించి వారికి ఆపరేషన్ ఆధార్ కార్డు తీసుకుని వచ్చిన వారి కి ఆపరేషన్ ను ఉచితంగా చేయుటకు అవకాశం కలదు. కావున గుంతకల్లు మరియు చుట్టు గ్రామాల ప్రజలు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమం శ్రీ విశ్వ విజ్ఞాన్ స్కూల్ సత్యనారాయణపేట, సిద్దేశ్వర నగర్, బిటి పక్కిరప్ప కాలనీ రోడ్డులో నిర్వహించబడును. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సంబంధించిన కరపత్రములను బుధవారం శ్రీ విశ్వ విజ్ఞాన్ స్కూల్ నందు విడుదల చేయడం జరిగినది. అనంతరం వివేకానంద పార్క్ హౌసింగ్ బోర్డ్ లో పదవ తరగతిలో ప్రధమ ద్వితీయ తృతీయ వచ్చిన విద్యార్థులకు బెస్ట్ లెజెండరీ అవార్డ్స్ మరియు సర్టిఫికెట్ స్కూల్ కరెస్పాండెంట్స్ కు మరియు ప్రధాన ఆచార్యులకు. స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు సన్మాన కార్యక్రమం కలదు. తప్పనిసరిగా పాఠశాలల కరస్పాండెంట్ పదవ తరగతి విద్యార్థులను హాజరగునట్లు శ్రద్ధ వహించాలని కోరుచున్నామని జనసేన సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సొసైటీ అధ్యక్షులు ఆదిశేషు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, వీహెచ్పీ నాయకులు బండి మురళి, జనసేన సొసైటీ సభ్యులు తరుణ్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

- అగ్రికల్చర్ ఆఫీసర్ స్వాతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి గుంతకల్లులో వున్నటువంటి ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో శ్రీ సిద్దేశ్వర ఎజేన్సి అండ్ లక్ష్మి ప్రసాద్ ఫర్టిలైజర్ షాప్స్ లో అమ్ముతున్నటువంటి కంది మరియు ఆముదము, సజ్జ, జొన్నలకు సంబంచిన రిజిస్టర్ లను తనిఖీ చేయగా వాటిలో స్టాక్ వ్యత్యాసాలు, రిజిష్టర్ లు సక్రమంగా లేకపోవడం వలన వారికి 1.66క్వింటాల్ దాని విలువ 46,480ను స్టాప్ సెల్ ఇవ్వడం జరిగింది. అనంతరం అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి మాట్లాడుతూ దుకాణదారులు ఎవరైనా నకిలీ మరియు నాణ్యత లేని కల్తీ విత్తనాలు రైతులకు అమ్మినట్లు మా దృష్టి కి వస్తె కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోనీ అవసరం అయితే షాప్‌ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో

# ఆగిన విద్యుత్ సరఫరా

**–చిమ్మచీకట్లో ప్రజలు... సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజల డిమాండ్**

**డి.హిరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాధనహాళ్ గ్రామంలో గత నాలుగు రోజులుగా చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. గత శనివారం నుండి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కాలిపోవడంతో అందకారం నెలకొంది. సంబంధిత అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ మరమ్మత్తులు చేసి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మరియు మండలంలోని కొత్త హడగలి గ్రామం లో తాగు నీరు లేకపొవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్నారు. తాగునీటి పథకం మోటర్ కాలిపోవడంతో తాగునీటి సమస్య నెలకొంది. వారం రోజులు గడుస్తున్నా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో నీటి కోసం పాత హడగలి గ్రామం వద్ద వ్యవసాయ పొలం నుండి రెండు కిలోమీటర్ల దూరం నుండి నీటిని తెచ్చుకున్నట్లు గ్రామస్తులు భీమయ్య, సిద్ధప్ప, ఎర్రిస్వామి తదితరులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హనుమాన్ జన్మదినోత్సవాన్ని

# జయప్రదం చేయండి

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా సోమల దొడ్డి గ్రామం నందు వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి జన్మదినోత్సవం మరియు 21వ వార్షిక దినోత్సవం జయప్రదం చేయాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ ప్రమోద్ స్వామి మరియు వెంకటేశ్వర ప్రసాద్,మురళి ఆపస్ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఎర్రి స్వామి, హర్షవర్ధన్ భక్తులను కోరుతున్నారు. ఈనెల 30వ తేదీ నుండి 1వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి చివరి రోజు స్వామి వారి ఊరేగింపు వీధులలో అశేష భక్తజనులతో జరుగుతుంది. కావున భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ప్రార్థన.



## అనంత ఉపాధ్యాయుల

# సమస్యలు పరిష్కరించండి..

**-రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లిన ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణారెడ్డి ఆంజనేయులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలను ఎస్ టి యు రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణారెడ్డి ఆంజనేయులు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నవారు అనంత ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావించారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.



## రైతు రుణాలకు వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయాలి

### - రైతు సంఘం నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : రైతు రుణాలను వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని రైతు సంఘం నాయకులు తాసిల్దార్ శోభా స్వర్ణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ మండల పరిధి లోని కొక్కంటి క్రాస్ నందుగల యూని యన్ బ్యాంకు లో రైతులు రుణాలు రెన్యువల్ చేసుకోవాలంటే అసలుతో సహా వడ్డీ కట్టాలని నిబంధనలు పెట్టినట్లు తెలిపారు. ఈ నిబంధన రైతులకు గుది బండగా మారింది. గత సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి వల్ల రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. రుణాలు రెన్యువల్ చేసుకోవాలంటే అసలు చెల్లించడానికి స్తోమత లేక కమిషన్ ఏజెంట్ల పై ఆధారపడాల్సి వస్తుం ది.ఈ కమిషన్ ఏజెం ట్లు ఒక్కొక్క రైతుతో వెయ్యి నుండి 2000 వరకు వసూలు చేస్తు న్నారని, ఈ నిబంధన లను తొలగించి వడ్డీ కట్టించుకొని రెండు వేలు చేసే ప్రక్రియను కొనసాగించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణా లు మంజూరు చేయా లన్నారు. నిబంధనల ను తొలగించి రైతుల కు ఉపశమనం కలిగిం చేలా చూడాలని లేనిప క్షంలో దశలవారీగా ఉద్యమం చేపడతామ న్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, కరీముల్లా తదితరులు పాల్గొ న్నారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీల పాత్ర కీలకం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల పాత్ర కీలకమని ఎంఈఓ బోల్లె ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో ఏజెన్సీ నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన 47 పాఠశాలలకు గాను 40 పాఠశాలల ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు. ఎంఈఓ తో పాటు ఏడి రామకృష్ణ, ఏజెన్సీ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం వంటలు వండాలని పరిశుభ్రత పాటించాలన్నారు. మెనూ లో ఉన్న ప్రకారమే పోషిక విలువలు ఉండే విధంగా వండి, విద్యార్థులకు వండించాలన్నారు. అనంతరం మండల పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి లు వనిత, ప్రశాంతి, ఎంఆర్సి సిబ్బంది నాగరాజు, రామ్మోహన్, శ్రీనివాసులు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కవిత, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. వెంకటరత్నం, గ్లోబల్ పాఠశాల అధినేత డాక్టర్ శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండపనేని రాజశేఖర్‌కు ఎన్టీఆర్ పురస్కారం

అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో సుదీర్ఘకాలంగా పాత్రికేయునిగా, వివిధ జబ్బులకు ఆయుర్వేద చికిత్సలు అందిస్తున్న గుండపనేని రాజశేఖర్ కు ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్మారక జాతీయ సేవా పురస్కారం లభించింది. నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా హైదరాబాదులో కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రధానోత్సవ కార్యక్రమంలో నందమూరి మోహనకృష్ణ, టిడిపి జాతీయ కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు జనార్ధన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మొత్తం 60 మందికి పురస్కారం అందజేయగా ఆయుర్వేద రంగంలో రాజశేఖర్ కు మాత్రమే ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నందమూరి తారకరామారావు మనవరాలు నందమూరి మోహన, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# బహుజనులకు జనాభా ప్రతిపాదికన వాటా దక్కినప్పుడే పురోగతి

### - హిమాలయన్ వీసీ కె.వేణుగోపాల్‌రావు ఆత్మీయ అభినందన సభలో వక్తలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశంలో బహుజనులకు అన్ని రంగాల్లో జనాభా ప్రతిపాదికన వాటా దక్కినప్పుడే వారి పురోగతి సాధ్యమని వక్తలు కొనియాడారు. హిమాలయన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ కె.వేణుగోపాల్‌కు ఫర్ సొసైటీ ఫౌండర్, చైర్మన్ పోతుల రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని మాసినేని గ్రాండ్ హోటల్లో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉద్యోగ సంఘాల నాలయకులు తరలివచ్చారు. ఈ సభకు అధ్యక్షత వహించిన పోతుల రాధాకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలనుంచి ఒక వ్యక్తి ఇంతటి అత్యున్నత పదవిని అందుకోవడం అనందించదగ్గ విషయమన్నారు.దేశవ్యాప్తంగా యూనివర్సిటీలు నిర్వీర్యమైపోయాయని, బిజెపి పాలన దేశాన్ని తిరోగమన వాదంలోకి తీసుకుపోతోందని అన్నారు.సన్మాన గ్రహీత, ప్రొఫెసర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ నిజానికి అభినందన సభలా లేదని బీసీల విజయో త్సవ సభలా ఉందని అన్నారు.బహుజనుల జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన వాటా దక్కడంలేదని వాపోయారు.బీసీ,ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టా శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి సభలో బహుజనుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయన్నారు.అనంత విద్యా వంతుల వేదిక అధ్యక్షులు బండి నాగరాజు మాట్లాడుతూ విద్య వివేకాన్ని నింపుతుందని, ఆ విద్యే వేణుగోపాల్ రావుని వైస్ ఛాన్సలర్ స్థాయికి చేర్చిందని,బహుజనులు విద్యను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ జాతీయ రాజకీయాలు దళిత మైనారిటీ లను రక్షణాత్మక పరిస్థితులలోకి నెడుతున్నాయని,ఈ వర్తమానం మరణసమానంగా ఉందని అన్నారు.మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ దళిత బహుజనుల్లో రాజకీయ చైతన్యం అధమ స్థాయిలో ఉందని ఈ స్థితి మారనంత వరకు బతుకుల్లో వెలుగులు నిండవని అన్నారు.మానవ హక్కులవేదిక జిల్లా ప్రతినిధి హెచ్ సుబ్బన్న మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల పరిరక్ష ణ దుర్భరంగా మారిపోయిందని,సరైన అవగాహనతో మాత్రమే మనం మనహక్కుల సాధనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .అనంతరం వీసీ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వేణుగోపాలరావు దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సదాశివరెడ్డి, జిరసం కొత్తపల్లి సురేష్ ,వరప్రసాద్, సగర శ్రీకాంత్, వెంకట రంగయ్య, వడ్డెర లక్ష్మీనారాయణ, కంబదూరి షేక్ నబి రసూల్, కోటి గారి వన్నప్ప, మిద్దె మురళీకృష్ణ ,చేగువేరా హరి,కురుబ మంజునాథ్, సింగర్ తలారి రామాంజ నేయులు, లక్ష్మణరావు, ఎండి నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, వాల్మీకి గంగాధర్, శ్రీనివాస్‌దళిత,బహుజన ,మైనారిటీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మామిడాకులపల్లిలో వ్యక్తిపై దాడి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని మామిడాకులపల్లి గ్రామంలో మహేష్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ఆది, ఎర్రి స్వామి, శేఖర, తదితరులు దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. పాప కక్షల నేపథ్యంలో తనపై దాడి చేసి గాయపరిచినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కౌంటింగ్ ఏజెంట్లు.. బీ కేర్‌ఫుల్

**మొదటి పేజీ తరువాయి**

నియామకానికి సంబంధించి ఫారం 18ని సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.

-నిబంధనల మేరకు అర్హులైన వీరికి ఆర్వోలు కౌంటింగ్ ఏజెంట్గా నియమిస్తూ ఆర్డర్ కాపీ ఐడి కార్డులు తయారుచేసి పంపుతారు.

-నాలుగో తేదీ ఉదయం 6 గంటల్లోపు అపాయింట్మెంట్ లెటర్ ఐడి కార్డులను తీసుకొని కేంద్రానికి వెళ్లి ఆర్ఓలకు చూపించాలి.

-ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో కౌంటింగ్ ఏజెంటు అపాయింట్మెంట్ను రద్దు చేసే అధికారము అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ కు వారం 19 ద్వారా ఉంటుంది.

**ఏజెంట్లకు అవగాహన తప్పనిసరి..**

ఓట్ల లెక్కింపులో ఫారం 17 సీ పార్ట్ 2 కీలకమైంది. ప్రతి కౌంటింగ్ ఏజెంటు పరిశీలకులు సహాయ పరిశీలకులు దీనిపై అవగాహన కలిగి ఉండాలి. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు ఈ ఫారం-17 సీ లోనే పొందపరిచిన మొత్తం ఓట్లు సరిపోల్చి చూడాలి. అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ నెంబరు పోలింగ్ కేంద్రం పేరు ఆ పోలింగ్ కేంద్రంలో వినియోగించిన కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్ గుర్తింపు నెంబర్లను ఆ ఫారం లోనే నమోదు చేస్తారు. ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల సంఖ్య ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల సంఖ్య పోలింగ్ కేంద్రంలోకి వచ్చాక ఓటు వేయడానికి నిరాకరించి వెళ్లిపోయిన వారి సంఖ్య ఓటింగ్ యంత్రంలో నమోదైన మొత్తం ఓట్ల సంఖ్య ఫారం 17 సీలో ఉంటాయి. టెండరు బ్యాలెట్లు సరఫరా చేసిన పేపర్ సీల్డ్ (ఓటరుకు పోలింగ్ కేంద్రంలో ఇచ్చే రెండు రంగుల స్లిప్పులు) సీరియల్ నెంబర్లు ఎన్ని పేపర్లు వినియోగించారు. వినియోగించిన పేపర్ల ఫీల్డ్ ఎన్ని తిరిగి రిటర్నింగ్ అధికారికి వెళ్లాయి పాడైన పేపర్ సీల్డ్ సీరియల్ నెంబర్ల వివరాలు ఇందులో ఉంటాయి.

**టాంపరింగ్ జరిగితే ఎలా వ్యవహరించాలి.....**

- కంట్రోల్ యూనిట్ టేబుల్ పైకి రాగానే అభ్యర్థి సీలింగ్ సెక్షన్ సక్రమంగా ఉందో లేదో కౌంటింగ్ ఏజెంట్లు చూసుకోవాలి.

- రిజల్ట్ సెక్షన్ పై స్ట్రిప్ట్ సీల్డ్ గ్రీన్ పేపర్ సీల్డ్ సక్రమంగా ఉన్నాయో లేదో చూడాలి.

-సీరియల్ నెంబర్లు ఫారం 17 సీలో నమోదు చేసినవి ఉండాలి.

-కంట్రోల్ యూనిట్ పేపర్ల ఫీల్డ్ అడ్రస్ ట్యాగులు ట్యాంపరింగ్ జరిగాయని అనుమానం వస్తే పరిశీలకులు ఆ విషయాన్ని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలి.

-టాంపరింగ్ జరగని కంట్రోల్ యూనిట్లను మాత్రమే లెక్కించాలి.

-ఒకవేళ కంట్రోల్ యూనిట్ ఆన్ కాకుంటే ఆర్ ఓ కు తెలియజేయాలి. ఆయన సరి చేస్తారు అప్పటికి పనిచేయకపోతే పక్కకు తీసుకొని వెళ్లి కంట్రోల్ యూనిట్ కు సంబంధించి వివి ప్యాట్ స్లిప్స్ కౌంట్ చేయాలి.

-ఎంపీ ఎమ్మెల్యే స్థానాల ఫలితాలకు సంబంధించి వేరువేరుగా కౌంటింగ్ హాల్స్ ఉంటాయి. మీకు కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే కూర్చోవాలి. అటు ఇటు తిరగరాదు వేరే టేబుల్ వద్దకు వెళ్లి కూర్చో రాదు.

-ఫలితాలు వెల్లడి సమయంలో మీ అభ్యర్థి వివరాలతో సహా అన్ని మీరు రాసుకోవాలి. మీతో పాటు అన్ని ఫలితాలను కూడా కౌంటింగ్ సూపర్వైజర్ కూడా నమోదు చేస్తారు.

**మార్గదర్శకాలు ఏవంటే.....**

- అభ్యర్థులు 18 ఏళ్లు నిండిన వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలి. సాయుధ రక్షణ కలిగిన వ్యక్తులను కౌంటింగ్హాలులోకి అనుమతించరాదు. కేంద్ర రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, మునిసిపల్ జడ్పీ చైర్మన్లు, పబ్లిక్ రంగ సంస్థల వ్యక్తులు ఏజెంట్లు కూర్చునేందుకు అనర్హులు. ప్రభుత్వం నుంచి గౌరవేతనం పొందేవారు పారామెడికల్ స్టాంపు రేషన్ డీలర్లు అంగన్వాడీ ఉద్యోగులు పోలింగ్ ఏజెంట్ గా ఉండకూడదు.



## వేరుశనగ పంపిణీని ప్రారంభించిన ఏడిఏ

కదిరి, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసుకొనే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో వేరుశనగ ను అందిస్తున్నట్లు అంది కదిరి వ్యవసాయ ఉపసంచాలకులు సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా బుధవారం కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి ఆర్బికే కేంద్రం నందు వేరుశనగ కాయల పంపిణీని ఏడిఏ సత్య నారాయణ, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో అంజనప్ప, వ్యవసాయ అధికారి శ్రీనివాసు లు రెడ్డి లు రైతులకు అందజేశారు. ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు విత్తన వేరుశనగ కాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. కదిరి మండలానికి 2839 క్వింటాళ్ల విత్తన మంజూరు చేయడం జరిగిందని ఇందులో కే సిక్స్ 2669, కదిరి లేపాక్షి 110 , విశిష్ట 60 క్వింటాళ్లు ఉన్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి కుర్రాడు సీనియర్ జిల్లా జట్టుకు ఎంపిక



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణానికి చెందిన విశాల మహేందర్ రెడ్డి అనే కుర్రాడు జిల్లా జట్టుకు బుధవారం ఎంపికయ్యారు. మహేందర్ రెడ్డి గతంలో ఖ-14 ,ఖ-16, -19 రాష్ట్రస్థాయి జట్టు కూడా సెలెక్ట్ కావడం జరిగింది .అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. మే 28 నుంచి జూన్ 3 వరకు కడపలో జరిగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ అండర్ అంతర్ జిల్లాల టోర్నమెంట్లలో పాల్గొంటున్నారు. ఎంపిక పట్ల, ఏటీఎల్ లలితమ్మ, సీనియర్ కోచ్ సాదిక్ వలి, ఆర్ డి టి క్రికెట్ కోచ్ భార్గవ్ , సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## విత్తన వేరుశనగను పరిశీలించిన ఏపీ సీడ్స్ ఎండి..



కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం రైతులకు రాయితీతో వేరుశనగ అందిస్తోంది. అందులో భాగంగా బుధవారం కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులకు వ్యవసా య అధికారులు విత్తన పంపిణీ చేస్తుండగా, ఏపీ సీడ్స్ ఎండి శివప్రసాద్, డిఏఓ సుబ్బారావు, ఏపీ సీడ్స్ నెల్లూరు డి ఎం సుబ్రహ్మణ్యం లు పరిశీలించారు. రైతులకు ఏపీ సీడ్స్ ద్వారా విత్తన్న కాయలను రైతులకు ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తన కాయలను అందిస్తు న్నట్లు తెలియజేశారు. నాసిరికం కాయలు పంపిణీని చేయడం లేదని వివరించారు. రైతుకు విత్తన కాయలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కదిరి ఏడీఏ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, ఏపీ సీడ్స్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 1న అక్కల్కోట్ వలి సామి ఆశ్రమంలో హనుమాన్ జయంతి వేడుకలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జూన్ ఒకటవ తేదీన రామభక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అకల్కోట్ మహారాజు సేవాసమితి వలి స్వామి ఆశ్రమం హెచ్ ఎల్ సి కాలనీలో వేడుకలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పండితులు సుంకేసుల వినయ్ మహేష్ ఆధ్వర్యంలో కొలువైన శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ఉదయం 8 గంటల నుండి పంచామృతాభిషేకం, సింధూరభిషేకం, ఆకు పూజ, వడమాల మహా మంగళహారతి ప్రసాద్ వినియోగం, హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు రూ. 300 రుసుము ముందుగా చెల్లించి గోత్రనామాలు 9396411169 నమోదు చేసుకోవాలన్నారు.

### చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో

## రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి జూన్ 4వ తేదీ జరుగుతున్న సాదారణ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పోలీసులు వివరించడం జరిగింది. చిలమత్తూర్ మండలములో సెక్షన్ 144 అమల్లో ఉంటుంది, ప్రజలు ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండి ప్రజాశాంతికి భంగం కలిగించరాదని, మండలం లో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుంది కనుక సభలు, సమావే శాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదు కనుక గెలిచిన పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. బాణసంచా పేల్చుటకు అనుమతి లేనందున ఎవరు కూడా బాణసంచా పేల్చరాదు. డిజేల కు ఏటువంటి అనుమతి లేదు కనుక వాటిని ఉపయోగించడం చేయరాదు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై రౌడీ సీట్లు, జిల్లా బహిష్కరణ లేదా పీడీ యాక్ట్ అమలు చేయబడతాయి.



కౌంటింగ్ సందర్భంగా మండలంలో కేంద్ర సాయుధ బలగాలు మోహరింపబడతాయి. కౌంటింగ్ సందర్భంగా ముఖ్యమైన కూడలి లోపోలిస్ వారు సిసి కెమేరాలు మరియు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయటం జరుగుతుంది. కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 2కిలోమీటరు వరకు ప్రైవేటు వ్యక్తుల యొక్క డ్రోన్ కెమెరాలను వాడటం నిషేధించడమైనది. కౌంటింగ్ సెంటర్ చుట్టూ, ముఖ్యమైన ప్రదేశాలలో కాన్సర్టిన కాయిల్స్(బార్బ్ ఫెన్సింగ్) వైర్ వేయబడుతుంది. కౌంటింగ్ సందర్భంగా ట్రబల్ మంగర్స్ ను ప్రివెంటివ్ అరెస్టు కానీ, హౌస్ అరెస్టు కానీ చెయడం జరుగుతుంది. ప్రజలు ఎవరు కూడ కౌంటింగ్ సెంటర్ వద్దకు రావడానికి అనుమతి లేదు, ఎవరు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లేదా సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు పెట్టడం గాని పోస్టులు పెట్టడం గాని చేయరాదని, అలా చేసిన వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు.

## నాణ్యమైన కాయలు పంపిణీ చేయాలి : సిపిఐ

ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : రైతాంగానికి జీవనా ధారమైన వేరుశనగ పంట నిమిత్తం ప్రభు త్వం నాణ్యమైన విత్త న వేరుశనగను పంపి ణీ చేయాల్సి ఉండగా సంబంధిత అధికారు లకు నిర్లక్ష్యం కారణం గా నాణ్యతలేని విత్తన కాయలను రైతులకు అంటగడుతున్నారని, వీటి స్థానంలో నాణ్య మైన విత్తన కాయలు సరఫరా చేయాలని సిపిఐ మండల కార్య దర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గత సంవత్సరం నాణ్య తలేని కాయలను సర ఫరా చేయడం వలన రైతులు భారీగా నష్ట పోయారని ప్రస్తుతం సబ్సిడీ తలపై పంపిణీ చేస్తున్న విత్తన వేరు శనగ నాసిరకంగా ఉం దన్నారు. ఒక్కో బస్తా లో 40 శాతం మేర బోటికలు వ్యర్థాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లా రైతాంగానికి నాణ్యమైన విత్తన వేరుశనగ పంపిణీ చేయాలంటూ జిల్లా వ్యాప్తంగా సిపిఐ నాయకులు ఆందోళన చేపట్టిన సంబంధిత అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది అన్నారు. తద్వారా రైతులకు నాణ్యమైన విత్తన కాయలు అంద డం లేదన్నారు. ప్రస్తుత ప్రైవేట్ మార్కెట్లో రైతు లకు అవసరమైన మేర నాణ్యమైన విత్తన కాయలు లభిస్తున్నా ప్రభుత్వ సరఫరా చేసే విత్తనాలు నాణ్యతగా ఉంటాయని భావిం చిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నార న్నారు.



ప్రైవేట్ మార్కె ట్ ధరకు, సబ్సిడీ ధరకు పెద్ద వ్యత్యాసం లేదన్నారు, ప్రభుత్వ సరఫరా పై నమ్మకం ఉంచిన రైతులకు రాగా నాణ్యతలేని కాయలు పంపిణీ చేయడం వలన రైతు లు నష్టపోయే ప్రమా దం ఉందన్నారు. రైతు లకు నాణ్యమైన విత్తన కాయలు సరఫరా చేసే లా చర్యలు తీసుకోవా లన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన చేస్తామని అన్నారు.

## ప్రశాంత విత్తన పంపిణీకి చర్యలు : సిఐ

**– మొదటిరోజు 1200 కింటాళ్ల వేరుశనగ పంపిణీ**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఖరీఫ్ లో రై తాంగ అవసరాల నిమి త్తం ప్రభుత్వం సబ్సిడీ ధరలపై పంపిణీ చేస్తు న్న ఇతను వేరుసెనగ కాయలను రైతులు ఎటువంటి ఆత్రుత, ఆందోళన కనపరచక ప్రశాంత వాతావర ణంలో తీసుకొని వెళ్లా లని, దానికి సంబంధిం చి తగు చర్యలు తీసు కున్నామని పట్టణ సీఐ యతేంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రైతు భరోసా కేంద్రంలో విత్త న వేరుశనగ కాయల పంపిణీ సీఐ యతీంద్ర ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున, వేరుశనగ విత్తనాల కోసం వచ్చే రైతులు గుంపులుగా రాకుండా ఒక్కొక్క రుగా వచ్చి తీసుకోవా లని కోరారు. విత్తన కాయల పంపిణీ సమ యంలో రైతులు సమ యమనం పాటిం చాలన్నారు. ఎటువంటి తొక్కిసలాటకు పాల్ప డకుండా తగు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. రైతులు తమకు సహకరించా లన్నారు. మండల వ్యా ప్తంగా 21 రైతు భరోసా కేంద్రాలలో మొదటి రోజున 1200 క్వింటా ల వేరుశనగ పంపిణీ చేశామని, మండల రైతాంగ సంవత్సరాల నిమిత్త మొదటి విడత గా మండలానికి 2100 క్వింటాళ్ల విత్తన వేరు శనగ కాయలు రావ డం జరిగిందని, మండ ల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసిం హ తెలిపారు. ఇతను వేరుశనగ కాయలు, కంది తదితర విత్తనా లు అవసరమైన రైతు లు తమ వివరాలు రైతు భరోసా కేంద్రాల లో నమోదు చేసుకోవాలన్నారు . కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కౌంటింగ్ రోజు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం, మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల కౌంటింగ్ పూర్తి చేసే వరకు అధికారులు సీరియస్ గా పని చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు - 2024 కౌంటింగ్ పై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, తహసీల్దార్ లు, కౌంటింగ్ సిబ్బందితో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కోసం అధికారులంతా బాధ్యతగా, గట్టిగా పనిచేయాలన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో 225 సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సిసిటీవీ కెమెరాల నుంచి జేఎన్టీయూలోని హంపి హాస్టల్, కలెక్టరేట్, పోలీస్ కంట్రోల్ రూమ్ కు లింక్స్ ఏర్పాటు చేయాలని, సిసిటీవీల ఏర్పాటు పూర్తి చేయడాన్ని మానిటర్ చేయాలన్నారు. జేఎన్టీయూలోని కౌంటింగ్ కేంద్రాల్లో రాళ్లు, రప్పలు, కర్రలు లాంటివి అన్నిటిని పూర్తిగా తొలగించాలన్నారు. బ్యారీ కేడింగ్, మూమెంట్ ప్లాన్ ను సిద్ధం చేయాలని, కౌంటింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో బ్యారీ కేడింగ్ ఉండాలని, పెండింగ్ లేకుండా వెంటనే పనులు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు ఐడి కార్డులను ఇవ్వాలన్నారు. జూన్ రెండవ తేదీన జిల్లాకు కౌంటింగ్ అబ్జర్వర్లు రానున్నారని, ఆరోజు నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని రకాల పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పార్లమెంట్, అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రాల్లో ఏమేమి ఉండాలో అవసరమైన మెటీరియల్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఎన్కోర్ లో డేటా అప్లోడ్ ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలన్నారు. పోస్ట్ కౌంటింగ్ ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, కౌంటింగ్ అనంతరం ఈవీఎంలన్నీ గోడౌన్ కు తరలించడం జరుగుతుందని, ఈ విషయం అభ్యర్థులకు తెలపాలన్నారు. కౌంటింగ్ కేంద్రం నుంచి ఈవీఎం గోడౌన్ వరకు ఆర్మ్డ్ సెక్యూరిటీతో ఈవీఎంలను తరలించాలన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణకుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, చౌదరి, మధుసూదన్, ఓబుల్ రెడ్డి, గురుస్వామిశెట్టి, అప్పాజీ, శోభారాణి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, ఏవో అంజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరు పార్టీ నాయకుల ఇళ్ల వద్ద ముళ్లకంచెతో భద్రత

**-జూన్ 4 ఎన్నికల ఫలితాల దృష్ట్యా భారీ బందోబస్తు**
**-రాళ్లదాడి నిందితులు అరెస్టు 121 కి చేరిక**





పోలీసులు గాలింపులు చర్యలు చేపట్టారు.

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో జూన్ 4వ తేదీ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో డీఐజీ ఫిమోన్ని ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన ఘర్షణ నేపథ్యంలో తాడిపత్రిలో భారీగా పోలీసులను మోహరించి శాంతి భద్రతలను అదుపులోకి తెచ్చారు. తాజాగా జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసాల వద్ద పోలీసులు ముళ్ళ కంచె ఏర్పాటు చేశారు.

కౌంటింగ్ అనంతరం అల్లర్లు జరుగుతాయన్న ఇంటలిజెన్స్ సమాచారంతో తాడిపత్రికి భారీగా కేంద్ర సాయుధ బలగాలు, ఏపీఎస్పీ బలగాలు వచ్చాయి. జూన్ 6వ తేదీ వరకు తాడిపత్రిలోకి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి వెళ్లవద్దని హైకోర్టు ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు తాడిపత్రి చుట్టుపక్కల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాళ్లదాడి కేసులో నిందితులను అరెస్టులు కొనసాగుతున్నాయి. రాళ్ల దాడి కేసులో ఇప్పటికే 121 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన వారి కోసం



**-అల్లర్లు గొడవలకు దిగితే చట్టం గట్టిగా బుద్ధి చెబుతాం**

పట్టణంలో డిఐజి షిమోన్ని ఆదేశాల మేరకు డి.ఎస్.పి ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలతో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పుట్లూరు రోడ్డు, కృష్ణాపురం, టైలర్స్ కాలనీ, జయనగర్ కాలనీ, ఎల్లనూరు రోడ్డు, సిబి రోడ్డు వరకు నిర్వహించారు. అల్లర్లు, గొడవల కు దిగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని తెలిపారు. అలాగేపట్టణంలో ప్రస్తుతం సెక్షన్ 144 అమలులో ఉంది ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమ్మిగూడటం చట్ట విరుద్ధమన్నారు. 144 సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అంటూ పోలీసుల హెచ్చరించారు.

## విత్తన వేరుశనగ దుర్వినియోగపరిస్తే చర్యలు తప్పవు

**-వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**



**రామగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని గంతిమర్రి రైతు భరోసా కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీ ద్వారా పొందిన విత్తన కాయలను రైతులు బయట అమ్మినా లేదా దుర్వినియోగపరచినా కఠిన చర్యలు తప్పవని సూచించటమైనది. విత్తన కాయలను తీసుకున్న రైతులు వాటిని సాగుచేసి తప్పనిసరిగా ఇ-పంట నమోదు చేయించుకోవలెనని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంతిమర్రి ఎంపీ.ఈ.ఓ. రామమోహన్ కలికివాండ్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పరిటాల శ్రీరాములయ్యకు ఘన నివాళి



**రామగిరి మేజర్ న్యూస్:** పోరాటాల ధీరత్వాన్ని పునికి పుచ్చుకొని, పేదల కోసం ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నతుడు కామ్రేడ్ పోరా టాల పరిటాల శ్రీరాములయ్య, కామ్రేడ్ సుబ్బయ్య, కామ్రేడ్ లింగన్న, కామ్రేడ్ రామాంజనేయులు వర్ధంతి సందర్భంగా ఆ మహోన్నతున్ని స్మరించుకుంటూ నసనకోట పంచాయతీ కొత్తగేరి గ్రామంలో వీరి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు స్థానిక అమరవీరుల కుటుంబ సభ్యులు మరియు కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షులు లింగాశ్రీధర్ నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతన్న, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కాయలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వేరుశనగ విత్తన కాయల పంపిణీలో భాగంగా బుధవారం గోరంట్ల మండలంలోని రైతు భరోసా కేంద్రాల నందు వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీఓ, వ్యవసాయ అధికారి, సచివాలయ సిబ్బంది, విఆర్వోలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేయడం జరిగింది. మండల పరిధిలో బుధవారం 670 క్వింటాలుకు గాను 770మంది రైతులు వేరుశనగ కాయలు లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ, ఆర్‌బికె సిబ్బంది మరియు రైతులు హాజరు కావడం జరిగింది.

## కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక కాలనీలు, ప్రాంతాలలో కొనసాగిన కవాతు నిర్వహించారు. గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ఫ్లాగ్ మార్చ్ కొనసాగిన ప్రాంతాలు అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగమేశ్వర సర్కిల్, అశోక్ నగర్, హౌసింగ్ బోర్డ్, నవోదయ కాలనీ, శారదా నగర్ లలో కొనసాగింది. కార్డెన్ సెర్చ్ లో భాగంగా ఆయా కాలనీలలో ఉన్న పాత కేసుల్లోని నిందితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ జూన్ నెల 4వ తేదీన జరుగుతుందని... ఆ రోజునే కాకుండా ఆ తర్వాత కూడా ఎలాంటి అల్లర్లు, గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ సింగ్, సిఐలు తిరుపతి ఉదయ్ సింగ్, మీనా మరియు నగర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విత్తన వేరుశనగ పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోనీ సచివాలయం వద్ద బుధవారం రైతులకు సబ్సిడి విత్తన వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమంను వ్యవ సాయదికారులు నిర్వహించారు. ఎంపిడిఓ రానెమ్మ, యస్.ఐ లింగన్న, ఏఓ భారతి చేతులు మీదుగా రైతన్నలకు అందించారు. వారు మాట్లా డుతూ సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలను మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రలలో పంపిణీ ప్రారంభిం చామని, రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. సిబ్బంది షాజాద్, భాస్కర్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ



ఓబుల దేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని సున్నం పల్లి ఆర్బికే కేంద్రంలో బుధవారం ప్రభుత్వం సబ్సిడీ వేరుశనగ కాయలను కదిరి వ్యవ సాయ శాఖ సహాయ సంచాలకులు ఎస్ సత్యనారాయణ ప్రారంభించారు. అనం తరం ఆయన వేరుశ నగ కాయల నాణ్య తను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనకాయల ను సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. వ్యా పారస్తులు రైతులకు ప్రలోభాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన వ్యాపారస్తు లకు హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 43 54 మంది రైతులు రిజిస్ట్రే షన్ చేసుకోగా తొలి రోజు 1570 క్వింటాళ్లు వేరుశనగ కాయలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకు లతో పాటు మండల వ్యవసాయశాఖ అధి కారి, సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కాయలు పంపిణీ

నల్లమాడ, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తన వేరుశనగ సాగు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయ డం జరిగింది. అందు లో భాగంగానే బుధ వారం మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేసు కున్న రైతులకు మొదట రోజు 590 మంది రైతులకు 600 క్వింటాళ్లు కే -6 రకం విత్తన కాయలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సుమతి తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాలలో విత్తన కాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు మూడు ప్యాకెట్లు విత్త న కాయలు పంపిణీ చేయనున్నట్లు ప్రభు త్వ రాయితీ ఫోను మిగిలిన ధర మొత్తా న్ని చెల్లించి రైతులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు విత్తన వేరుశనగ కాయలు పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఆర్ బి కే కేంద్రాలలో ప్రభుత్వం రైతులకు రాయితీతో అందజేస్తున్న విత్తన వేరుశనగ కాయలను బుధవారం తాసిల్దార్ శోభా సువర్ణమ్మ, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయకులు ప్రారంభించారు. అందులో భాగంగా తనకల్లు రైతు భరోసా కేంద్రం వన్ నందు రైతులకు వేరుశనగ కాయలను అధికారు లు పంపిణీ చేశారు. విత్తన కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండ లానికి 4617 క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయ లు రావడం జరిగిందని తెలిపారు. కే-6 రకం 4557, కదిరి లేపాక్షి 30, విశిష్ట 30 క్వింటాళ్ల వేరుశన కాయలు ఉన్నట్లు తెలిపారు. వీటిని ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు కోసం పనులు పూర్తి..

- తగిన మానవ వనరుల సిద్ధం చేశాం
- కౌంటింగ్ సందర్భంలో మూడంచెల భద్రత ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు



పుట్టపర్తి, మేజర్ న్యూస్: ఓట్ల లెక్కింపు కోసం తగిన మానవ వనరుల సిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పి అరుణ్ బాబు న్యూఢిల్లీ లోని ఎన్నికల అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు.

న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి బుధవారం సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ సన్నద్ధతపై డిఈఓలు, సీపీలు, ఎస్పీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ నిర్వహించారు.

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సమీక్షిస్తున్నారు.

స్థానిక కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ ఆర్వో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్యకదిరి ఆర్ ఓ వంశీకృష్ణ, పుట్టపర్తి ఆర్వో భాగ్యరేఖ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి ఆయా నియోజకవర్గాల సహాయ ఎన్నికల అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జూన్ 4 మంగళవారం రోజున చేపట్టనున్న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి కౌంటింగ్ సిబ్బంది, ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డులు జారీ చేసిన వారిని , ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయ్యే ఎన్నికల సిబ్బంది, అభ్యర్ధులను, ఎన్నికల ఏజెంట్స్, కౌంటింగ్ ఏజెంట్స్ లని మాత్రమే అనుమతించడం జరుగుతుందనీ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది కి తొలి ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. నియోజక వర్గాల వారీగా గుర్తింపు కలర్ కోడ్ ఇస్తూ వారిని తప్ప ఆయా నియోజక వర్గాల కౌంటింగ్ హాల్లోకి ఇతర వ్యక్తులను అనుమతించడం జరగదన్నారు. ఇందుకోసం ఇప్పటికే రాజకీ య పార్టీలకు, అభ్యర్ధులకు, ఏజెంట్స్ కు అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. కౌంటింగ్ సిబ్బంది , ఈ సి ఐ ద్వారా గుర్తించిన అధికారం పొందిన వ్యక్తులు, ఎన్నికల విధులు సంబంధించి ప్రభుత్వ అధికారులు , అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు %డ% కౌంటింగ్ ఏజెంట్లను మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. ఈవిఎమ్ , పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్లు లెక్కింపు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లో భాగంగా ఈవిఎమ్ ఓట్ల కోసం పిసి పరిధిలో 98 టేబుల్స్ 137రౌండ్స్ , ఏసి పరిధిలో 98 టేబుల్స్ 137రౌండ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాప్తాడు నియోజకవర్గానికి 14 టేబుల్స్, 21రౌండ్లు అనంతపురం లోని కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో రెండు చోట్ల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు హిందూపురం సమీపంలో బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి అంతస్తులో సివిల్ ఇంజనీర్ బ్లాక్ నందు మడకశిర నియోజకవర్గ సంబంధించిన, అసెంబ్లీ/ పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో కౌంటింగ్ నిర్వహణ చేపట్టడం జరుగుతుంది. బిట్ కళాశాలలోని మొదటి అంతస్తులోని ల్యాబ్ బ్లాక్ నందు కదిరి నియోజకవర్గానికి సంబంధించిన, అసెంబ్లీ మరియు పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగు తుంది. బిట్ కళాశాలలో సెకండ్ ఫ్లోర్ నందు EEE బ్లాక్ నందు పెనుగొండ నియోజకవర్గం సంబంధించిన, అసెంబ్లీ మరియు పార్లమెంట్ కి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగు తుంది. బిట్ కళాశాలలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ బ్లాక్ నందు హిందూపురం అసెంబ్లీ నియోజకవ ర్గాలకు సంబంధించిన, హిందూపురం పార్లమెంట్ స్థానానికి సంబంధించిన కౌంటిం గ్ ప్రక్రియలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లేపాక్షి లోని నాయన పల్లి క్రాసు వద్ద చోళ సముద్రం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు, పుట్టపర్తి, ధర్మవరం, అసెంబ్లీ/ పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ జరిగే గురుకుల పాఠశాల మొదటి అంతస్తు లో పుట్టపర్తి నియోజకవర్గం సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ , గురుకుల పాఠశాల రెండో అంతస్తు నందు ధర్మవరం నియోజక వర్గానికి సంబంధించిన రెండో అంతస్తులు కౌంటింగ్ పక్రియ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. హిందూపురం పార్లమెం టు నియోజక వర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు గ్రౌండ్ ఫ్లోర్ లో మూడో నెంబర్ రూమ్ నందు కౌంటింగ్ ప్రక్రియ ప్రత్యేక బారికెట్లు భద్రత చర్యల మధ్య కౌంటింగ్ ప్రక్రియకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 140సీసీ కెమెరాలు, పోలీసులు ఆధ్వర్యంలో 7 సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్పీ పి మాధవరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రెండు చోట్ల కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా కౌంటింగ్ ఆవరణలో ఒక కీలో మీటరు పరిధిలో 144 సెక్షన్ , 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఒక కంపెనీ కేంద్ర ఆర్మ్డ్ పోలీస్ బలగాలు, ఒక ప్లాటూన్ ఏపీఎస్పి బలగాలు, ఇద్దరూ అదన పు ఎస్పీ లు, 9 మంది డీఎస్పీలు, 13మంది సీ ఐ లు, 64మంది ఎస్ ఐ/ఆర్ ఎస్ ఐ లు, 97 మంది ఏ ఆర్ ఎస్ ఐ లు , 326మంది హేడ్ కానిస్టేబుల్స్, 128 మంది పోలీస్ కానిస్టేబుల్స్, 242మంది హోం గార్డులు నియమించినట్లు తెలిపారు. హిందూ పురం, పెనుగొండ, పుట్టపర్తి నియోజకవ ర్గాలకు సంబంధించిన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ ప్రక్రియ పై చేపట్టిన పనులపై న్యూఢిల్లీ ఎన్నికల అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# జాతరలో వైసిపి నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలేపల్లె తాండలో రెండు రోజులుగా మారెమ్మ జాతర కార్యక్రమం లో గ్రామ స్తులు కలిసి మెలసి ఎంతో ఘనంగా జరు పుకున్నారు. బాలేపల్లి తాండా సర్పంచ్ సోనాలమ్మ, హైటెక్ రమణ ఆహ్వానం మేరకు కదిరి వైఎ స్ఆర్సీపీ నియోజకవర్గ నాయకులు పూల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బత్తల వెంకట రమ ణలు విచ్చే సారు. సర్పంచ్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. వారి నివాసంలో ఆతిథ్యంను స్వీకరించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలుతో సరదాగా ముచ్చటిం చారు. రానున్న ఎన్ని కల ఫలితాల్లో వైఎస్ఆర్సీపీ అధికస్థాయిలో గెలుపును సొంతం చేసుకోవడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేసారు. జట్పిటీసీ బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కురుకూరు నిరంజన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ కోనపల్లి రమణారెడ్డి, రాష్ట్ర పాలఏకిరి సంఘం డైరక్టర్ దశరథ నాయుడు, సింగల్ విండో



ప్రెసిడెంట్ బొమ్మిరెడ్డి హరి సుధాకర్ రెడ్డి, జేసి యస్ కన్వీనర్ సమివుల్లా, వక్ బోర్డు డైరెక్టరు ఖలందర్, సర్పంచులు యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, బావాఖాన్, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, శ్రీకంఠ రెడ్డి, వీరారెడ్డి, సోషియల్ మీడియా కన్వీనర్ ఉంట్ల యుగంధర్ రెడ్డి, రామంజీనేయులు, అంజినప్ప, దొడ్డేప్ప, హనుమంతు రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధం

## – జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్: న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి బుధవారం సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ సన్నద్ధతపై అన్ని నియోజకవర్గాల ఆర్వోలు , జిల్లా ఎన్నికల అధికారులు మరియు పోలీస్ కమిషనర్లు , ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సమీక్షించారు. అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్), జిల్లా ఎస్పీ గౌతమి శాలి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నగరంలోని జేఎన్టీయూలో మెయిన్ బిల్డింగ్, అడ్మిన్ బిల్డింగ్, ఈసిఈ భవనాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లపై అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి పూర్తిగా తెలియజేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారీ కేడింగ్ పూర్తి చేశామని, సీసీటీవీల ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ, వాటర్ ప్రూఫింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యాక ఈవీఎంల సీలింగ్ కోసం ఏర్పాట్లు చేపట్టామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, కౌంటింగ్ ప్రక్రియను 4 గంటలలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఒక రౌండ్ శిక్షణ పూర్తి చేశామని, జూన్ 2వతేదీన రెండవ రౌండ్ శిక్షణ నిర్వహిస్తామన్నారు. కౌంటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకోసం సెక్టోరియల్ అధికారుల నియామకం, సీసీటీవీల ఏర్పాటు, 133, 144 సెక్షన్ లను అమలు చేస్తున్నామన్నారు. అలాగే అదనపు బ్యారీ కేడింగ్, సీసీటీవీల ఏర్పాటు చేపట్టామని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి హింస జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొబైల్ పికెట్స్, మొబైల్ పార్టీలను, నైట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని, గొడవలు చేసేవారిని, రౌడీషీటర్ల ను గుర్తించి బైండోవర్ చేశామన్నారు. పోలింగ్, ఆ తరువాత ఏర్పడిన హింస నేపథ్యంలో తాడిపత్రి పట్టణంలో 7 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ 149 - ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ ప్రక్రియ కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 19 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ ప్రక్రియ కోసం 19 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 15 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టామని, కౌంటింగ్ ను సజావుగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణకు మారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.


# రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ



నంబులపూలకుంట మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వేరుశనగ విత్తన కాయలను రైతులకు బుధవారం పంపిణీ చేసినట్లు వ్యవసా యాధికారి తెలిపారు. నంబుల పూలకుంట 1,2 ఆర్ బి కే పరిధి లో తహసిల్దార్ నరేంద్రబాబు , వ్యవ సాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, ఈవో ఆర్డి మనోహర్ ఆధ్వ ర్యంలో రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసా య అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి 3000 క్వింటాల్ల వేరుశనగ , 50 క్వింటాలు కందులు, జీలుగ విత్తనాలు 5 క్వింటాలు మంజూరు అయ్యాయని తెలి పారు. అన్ని ఆర్.బి. కెలలో కలిపి వేరుశ నగ 2263 క్వింటాలకు 2026 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.వారందరికీ కూడా బుధవారం నుండి విత్తన పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్లో ముందస్తుగా వర్షాలు పడుతుండటంతో రైతులు వేరుశన విత్త నానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. రైతులందరికీ సరిపడా విత్తనాన్ని అంది స్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. అలాగే మండల పరిధి లోని అన్ని ఆర్ బి కే లలో కూడా ఈరోజు నుండి విత్తన పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే విత్తనం తీసు కున్న ప్రతి రైతు అంగీకార పత్రం రాయించుకున్నారు. కాబట్టి విత్తనం దుర్వినియో గం కాకుండా తమ పొలంలో విత్తుకొని ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శిరీష, ఆర్.బి.కె అసిస్టెంట్, యుగంధర్, ధనలక్ష్మి, అంజినాయక్, ఎంపీఈవోలు రైతులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సమయంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం – సీఐ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఓట్లు లెక్కింపు తరువాత ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణ పనిచేస్తున్నామని పట్టణ సీఐ కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని చిత్రావతి రహదారి గుట్ట, కల్పవృక్షం తదితర ప్రాంతాల్లో సిఐ ఆధ్వర్యంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. అనుమానం ఉన్న ప్రతి ఇంటిని శోదా చేశారు. ఎలాంటి మారణా యుధాలు ఉన్న వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఎన్నికల కౌంటింగ్ తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేసి అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్ చర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడ బాలసంచా వికరించరాదని, పెట్రోల్, డీజల్ లూజు విక్రయాలు చేయకుండా చర్యలు చేపట్టమన్నారు. ఘర్షణలు, అలజడులు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టామని అవసరమైతే నగర బహిష్కరణ చేస్తామని, పీడీ యాక్ట్ ను ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలు సృష్టించేవారిని త్వరితగతిన బైండోవర్ చేయండి

**– ఆత్మకూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గౌతమిశాలి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సమస్యలు సృష్టించే వారిని త్వరితగతిన బౌండోవర్ చేయించాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. క్రిటికల్ గ్రామాలను తరుచూ సందర్శించి సమస్యలు ఉత్పన్నం కాకుండా, గ్రామాలలో ప్రశాంతత లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పెట్రోలింగ్ లు, గ్రామసభలు, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కౌంటింగు, ఆ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డి, ఎస్సై మునీర్ అహ్మద్ లు పోలీసుస్టేషన్ తనిఖీల్లో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జెఎన్టియు వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ రావు కి వినతి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీటెక్ పీజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యా దీవెన వసతి దీవెనతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థినిని పరీక్షలకు అనుమతించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జెఎన్టియు వైస్ ఛాన్సలర్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు,ప్రధాన కార్యదర్శి రమణయ్య కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీటెక్ పీజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెన పడలేదు కాబట్టి మీరు డబ్బులు చెల్లించి పరీక్షలు రాయాలని విద్యార్థులకు కళాశాల మేనేజ్మెంట్ వారు తెలియజేస్తున్నారు. పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులు ఎంతో ఆశయంతో ఉన్నత చదువులు చదవాలని కింద స్థాయిలోనే కష్టపడుతూ కన్వీనర్ కోటాలో సీటు సంపాదిస్తే ఎటువంటి డబ్బులు లేకుండా పై చదువులు పూర్తయితాయని ఆశతో ప్రస్తుతం బీటెక్ పీజీ కోర్సులు విద్యార్థులు చేరితే కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యా దీవెన వసతి దీవెన పెండింగ్లో ఉన్నదని విద్యార్థులు డబ్బులు చెల్లించాలని కళాశాల మేనేజ్మెంట్ వారు తెలియజేశారు. విద్యార్థులు ఉన్నఫలంగా డబ్బులు చెల్లించాలంటే ఎక్కడి నుంచి తీసుకొస్తారని



ప్రశ్నించారు. బీటెక్ చేరే సమయంలో మంచి ర్యాంకు వచ్చిన విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ వారు ఒకటికి పది సార్లు కాల్ చేసి మా కళాశాల చేరండి బాగుంటది వసతులు బాగుంటాయి విద్య బాగుంటాదని ఎటువంటి ఒక రూపాయి కూడా లేకుండా మీకు కన్వీనర్ కోటాలో సీటు వస్తుందని విద్యార్థులకు తెలియజేసి కన్వీనర్ కోటాలో సీటు వచ్చిన తరువాత ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు పడలేదని విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా పరీక్ష ఫీజు కట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు తక్షణమే ఆయా కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీటెక్ కోర్స్ పూర్తయిన విద్యార్థులు ఉన్నత చదువులకు చదవాలని ఉంటే కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు ఎంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నది కావున ఆ డబ్బులు వచ్చేంతవరకు మీకు సర్టిఫికెట్లు ఇవ్వము ఒకవేళ మీకు సర్టిఫికెట్లు కావాలంటే డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకొని పొందని విద్యార్థులకు కళాశాల మేనేజ్మెంట్ వారు తెలియజేస్తున్నారు.

పేద మధ్య తరగతి విద్యార్థులు బీటెక్ కోర్సు పూర్తిచేసుకుని రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు రాక వీళ్ల దగ్గర డబ్బులు కట్టేకి లేక సర్టిఫికెట్లను కళాశాలలోనే పెట్టుకొని ఉన్నత చదువులకు దూరం అవుతూ విద్యను మానివేస్తూ ఏదో చిన్న చిన్న పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు తక్షణమే పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు రారాజు సమీర్ అరుణ్ విశాల్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.